## కామ్రేడ్ బాల మల్లేష్‌కు నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి కె ఎం యు, బీసీ హక్కుల సాధన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క బాల మల్లేష్ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. ఆదివారం రోజున బాల మల్లేష్ మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 02 డిసెంబరు , 2024 | పేజీలు :05


# ఆర్‌టిసి ఎలక్ట్రిసిటీ బస్ డ్రైవర్ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**సమస్యల పరిష్కరించాలని గత రెండు రోజులుగా ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లు సమ్మె చేస్తుండగా వారికి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముకుంద రెడ్డి, ఎడ్ల రమేష్, ట్రాన్స్‌ఫోర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి హాజరై సంఘీభావం తెలియజేశారు. సిఐటియు నాయకత్వం సంఘీభావం విషయం తెలుసుకున్న ఏజెన్సీ జేపిఎం బుధవారం అన్ని విషయాలపై అంగీకారంగా ఒప్పందం చేసుకుంటామని తెలియజేసిన మూలంగా సమ్మె తాత్కాలికంగా వాయిదా వేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్టీసి ఎలక్ట్రికల్ బస్సులను చక్ర కంపెనీ ద్వారా కరీంనగర్, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్‌లో 500 చక్ర కంపెనీ ద్వారా ఎలక్ట్రిక్ బస్ సర్వీసులు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కంపెనీకి ఆర్టీసీ నుంచి కిలోమీటర్‌కు 39 రూపాయల నుంచి పేమెంట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ బస్సులో నడిపే డ్రైవర్లను జెబిఎం, ఎలక్ట్రా, హంస తదితర ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తోందన్నారు. ఒక్కొక్క డిపోలో ఒక్కో తీరు వేతనాలు, వర్కింగ్ అవర్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాల్లో అసమానతలు ఉన్నాయన్నారు. ఓవర్ టైమ్ డ్యూటీకి ఒక్క రూపాయి సైతం చెల్లించడం లేదన్నారు. కరీంనగర్‌లో ఈ బస్సులు నడిపే డ్రైవర్లకు 26 రోజులు పనిచేస్తే పిఎఫ్ కటింగ్ కాకుండా రూ.19200 ఇస్తామని డ్రైవర్లకు ప్రైవేట్ ఏజెంట్స్ జేబిఎం ఒప్పందం కుదుర్చుకున్నారని, కానీ ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. ఈ బస్సు డ్రైవర్లకు ఐడి నెంబర్లు ఇష్యూ చేశారని, ఐడి మీదనే బస్సులు, టికెట్ ఇష్యూ మిషన్స్ ఇచ్చి వీధుల్లోకి తీసుకున్నారని, ఆర్టీసి నౌకరి అని సంబరపడిన కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలు మోసం చేస్తున్నాయన్నారు. కరీంనగర్ టు డిపోకు 41 బస్సులు అప్పగించిన జై బారత్ మారుతి (జెబిఎం) డ్రైవర్లను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఆగస్టు మాసంలో ట్రైనింగ్ ఇచ్చారని, 50 శాతం ఇస్తామని ఇవ్వలేదన్నారు. సెప్టెంబర్లో ఏడు రోజులు జీతం పెండింగ్‌లోనే పెట్టారన్నారు. అక్టోబర్ జీతాలు అందరికీ ఇవ్వకుండా కొంతమందికి రూ.5 వేల నుంచి పది వేల వరకు ఇన్‌స్టాల్‌మెంట్ రూపకంగా జీతాలు ఇచ్చారన్నారు. ఏజెన్సీలన్నీ శ్రమదోపిడీ చేస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యం, ఏజెన్సీ మొండి వైఖరితో సమస్యలు పేరుకుపోయాయన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని, డిసెంబర్ 4న చర్చలు సఫలం కాకుంటే సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని హెచ్చరించారు.



## కార్పొరేటర్ పట్టుదల...
# నెరవేరనున్న 40 ఏళ్ల కల...!



### ఎట్టకేలకు సంపు నిర్మాణ పనులు ప్రారంభం




**ప్రజాపక్షం/రామగుండం:**రామగుండం పట్టణంలోని 20వ డివిజన్ ఎస్టీ కాలనీ, బి.సి.కాలనీ, భరత్‌నగర్‌తోపాటు ప్రస్తుత ఇందిరమ్మకాలనీల్లోని 700 నివాస కుటుంబాల ప్రజలు 40 ఏళ్లుగా తాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. చిన్న గుట్ట ప్రదేశంలో ఇళ్లు నిర్మించుకోవడంతో ఇక్కడ బోరుబావులు వేసిన, పైపులైన్లు వేసిన నీరు అందడంలేదు. చేతి పంపుల్లో నీరు అడుగంటుపోతున్నాయి. ఉన్న రెండు మూడు చేతి పంపులతోనే నీటి ఇబ్బందులను తీర్చుకుంటున్నారు. 14 ఏళ్ల క్రితం ఎస్టీకాలనీ వద్ద రాష్ట్ర గ్రహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.30 లక్షలతో 90 వేల కిలోలీటర్ల సామర్థ్యంతో ట్యాంకు, అంతర్గత పైపులైన్లు నిర్మించారు. అయితే ట్యాంకు ఎత్తులో నిర్మించడంతో దిగువన కొద్ది దూరంలో ఉన్న మిషన్ భగీరథ ప్రధాన పైపు లైను నుంచి పైకి నీరు ఎక్కడం లేదు. చాలా ఏళ్లుగా ట్యాంకు నిరుపయోగంగా పడి ఉంది. స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ ఏలాగైన కాలనీవాసులకు తాగునీటి వసతి కల్పించాలని రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కోరారు. ట్యాంకు సమీపంలో బోరుబావి తవ్వించి తాత్కాలికంగా నీరు అందేలా చేశారు. కానీ, ట్యాంకు పైకి నీరు ఎక్కడంలేదు. ఏలాగైన కాలనీవాసులకు తాగునీరు అందించాలంటూ పలుమార్లు ఎమ్మెల్యే, నగరపాలక మేయర్, కమిషనర్, అధికారులకు కార్పొరేటర్ సతీష్‌కుమార్ వినతి పత్రాలు అందజేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నగరపాలక కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ ప్రగతి కింద రూ.8 లక్షల నిధులతో సంపు నిర్మించి ట్యాంకులోకి నీరు ఎక్కిస్తామని అధికారులు చెప్పారు. సంపు నిర్మాణానికి స్థలం లభించలేదు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు చెప్పడంతో ఇక్కడి పాత ఎమ్పీడీవో కార్యాలయం అవరణలో స్థలం ఇచ్చారు. సంపుకు, పంపుహౌజ్ ఏర్పాటుకు రూ.23 లక్షలు ప్రతిపాదనలు చేశారు. మరో రూ.15 లక్షలు మంజూరు చేయాలని కార్పొరేటర్ ఒత్తిడి చేయడంతో ఎట్టకేలకూ నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. నెల రోజుల్లో సంపు నిర్మాణం పూర్తి చేసి పంపు హౌజ్ ఏర్పాటు చేసి కాలనీవాసులకు తాగునీరు అందించనున్నారు. పట్టువదలని విక్రమార్కుడులాగా కార్పొరేటర్ అన్నిరకాల ప్రయత్నాలు చేయడం వల్లనే నేడు కాలనీవాసులకు తాగునీరు అందనున్నది. వారి 40 ఏళ్ల కల నేరవేరనున్నది.

## నిర్మల్‌ను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచాలి..

### జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు..

**ప్రజాపక్షం/మామడ:**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జడ్పీహెచ్ఎస్ మామడ మండల కేంద్రంలోని ఉన్నంత పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవాలు విద్యా రంగం అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించగా మండలంలోని ఆయా ఉన్నత పాఠశాల నుండి సూమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు హాజరై.విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ పిల్లలు ఆసక్తితో ఇష్టపడి చదవాలని చదువుల తల్లి కొలువైన నిర్మల్ జిల్లాను విద్యలో అగ్రస్థానంలో ఉంచాలని కోరారు.పదవ తరగతి ఫలితాల్లో ఇప్పటికే రాష్ట్రంలో రెండు సార్లు మొదటి స్థానంలో ఉన్నామని ఇప్పుడు కూడా మొదటి స్థానంలో ఉంచి హ్యాట్రిక్ సాధించాలని విద్యార్థులని కోరారు.మన రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా అన్ని విభాగాల్లో ప్రత్యేక స్థానంలో ఉందని బాసర సరస్వతి దేవస్థానం తెలంగాణలోనే ఇక్కడే ఉందని,ఇంత ప్రత్యేకత కలిగిన నిర్మల్ జిల్లాని మళ్లీ పదవ తరగతిలో నిర్మల్ జిల్లాను మరొకసారి అగ్రగామిగా ఉంచి రాష్ట్రంలోనే నిర్మల్ ను ప్రత్యేకంగా ఉంచాలని అన్నారు.అందుకు ప్రణాళికబద్ధంగా కష్టపడి చదవాలన్నారు.మామడ మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతిని జెడ్పీహెచ్ఎస్ మామడ విద్యార్థి డి.గిరిచందన్,రెండవ బహుమతిని బి.బిందు కేజీబీవీ మామడ,మూడవ బహుమతిని బి.రాధిక కేజీబీవీ మామడ విద్యార్థులు సాధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,సెక్టోరియల్ అధికారి లింబాద్రి,వై.వెంకటరమణారెడ్డి,మామడ పాఠశాల ఉపాధ్యాయులు కే.చక్రధర్,ధర్మపురి,పొన్కల్ పాఠశాల నుండి ప్రమోద్ కుమార్,లక్ష్మన్ కొరటికల్ పాఠశాల నుండి గిరిధర్ కస్తూర్బా పాఠశాల నుండి శ్యామల పాల్గొన్నారు.



## అడవికి నిప్పు.. వన్యప్రాణులకు ముప్పు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :**అడవికి నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణులకు ముప్పు కలుగుతుందని వావుదాం బీట్ అధికారి అమరేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని గంటలగూడెం, కాప్రి, బనారు గొంది గ్రామాల ప్రజలకు అడవికి నిప్పు పర్యావరణ ముప్పు, అటవీ జంతువుల సంరక్షణ పై అవగాహన కల్పించి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలం నేపథ్యంలో అటవీ ప్రాంతాలకు వెళ్లే పశువుల కాపరులు నిప్పు వెలిగించకూడదని, దీనితో అటవీ ప్రాంతం కాలిపోయి పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందన్నారు. గిరిజనులకు గతంలో ఇచ్చిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్నంత వరకు మాత్రమే భూమి సాగు చేసుకోవాలని, ఎక్కువగా సాగు చేస్తే పిడి చట్టం కింద కేసు నమోదు చేయాల్సివస్తుందని తెలిపారు. అడవిలో దొరికే ఇప్పపువ్వు ఇతర పండ్ల సేకరణ ద్వారా ఆర్థికంగా ఎదగాలని, అటవీ సంరక్షణలో గ్రామస్తులు తమకు సహకరించాలని కోరారు. అక్రమ కలప తరలించకుండా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తే అటవీ అధికారులకు తెలియజేయాలని అన్నారు. అటవీ ప్రాంతంలో అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చితే పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వావుదాం గ్రామ మాజీ సర్పంచ్ కీర్తనరావు, ఆయా గ్రామాల పటేళ్ల ఆత్రం రాజు, ఆత్రం భీము, బనారు గొంది వీఎస్ఎస్ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

## ఆందోళనకు చేపట్టిన నాయకులు

**ప్రజాపక్షం/బెల్లంపల్లి:**తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల్లో జరుగుతున్న అనేక సంఘటనలు దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నాయకులు గురుకులాల బాటపట్టారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాసిపేట గురుకులాన్ని బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ ఆధ్వర్యంలో సందర్శించగా ప్రిన్సిపల్, సిబ్బంది అడ్డుకోవడంతో పాఠశాల ఎదుట నాయకులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న తాళ్ల గురుజాల ఎస్ఐ రమేష్ అక్కడకు చేరుకొని విద్యార్థి సంఘాల నాయకులకు పాఠశాలలోనికి వెళ్లడానికి ఎలాంటి అనుమతులు లేవని తెలపడంతో పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ కలగజేసుకొని కొందరిని లోపలికి అనుమతించడంతో నాయకులు పాఠశాలలో ఉన్నటువంటి వసతులను, వంటలను, సరుకులను, కూరగాయలను పరిశీలించారు. పప్పులో పూర్తిగా నీళ్లు ఉన్నాయని, మీ ఇంటిలో ఇలానే తింటారా అని సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులను పిల్లల యోగక్షేమాలపై ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చైతన్య, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనాథ్, పట్టణ అధ్యక్షులు అరుణ్, నాయకులు అఖిల్, అశోక్, సాయి కిరణ్, శివ, పవన్,

## ఇసుక, మొరం గుట్టలు మాయం చేసింది ఎవరో...



**ప్రజాపక్షం/బాన్సువాడ:**బాన్సువాడ నియోజకవర్గంలో ఇసుక మాఫియా, మొరం మాఫియాతో గుట్టలను మాయం చేసి మంజీరను ఎండగట్టింది ఎవరో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసని మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ అన్నారు. ఆదివారం బీర్కూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటి ఛైర్మన్ పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తనపై మాజీ డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసేముందు ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఎక్కడికైనా వెళ్లే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం ముప్పై సంవత్సరాలు ఆస్తులు అమ్ముకొని ఆయన కోసం కష్టపడి పనిచేస్తే తనపై నిందలు మోపడం సమంజసం కాదన్నారు. భైంసాలో తనతోపాటు కుటుంబ సభ్యులకు కలిపి 39 ఎకరాలు ఉన్నాయని 70 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పనులు చేయమని చెబితేనే అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇప్పటివరకు ప్రభుత్వం నుండి నాలుగు కోట్ల 18 లక్షల బిల్లులు పెండింగ్ ఉన్నాయని, బిల్లులు ఇప్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తనకు ఐదు కోట్ల అప్పులు ఉన్నాయని అప్పుల వివరాలను ఆయన తెలిపారు. తనకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి మధ్య అగాధం సృష్టించింది భాస్కర్ రెడ్డే అన్నారు. నాలాగా ఇలా ఎంతో మంది నాయకులను వాడుకుని ఎదగనీయకుండా చేస్తుంది భాస్కర్ రెడ్డే అన్నారు. రాజకీయాలు తాను ఏనాడు డబ్బులు ఆశించలేదని, డబ్బులు సంపాదించినట్లు నిరూపిస్తే మండల ప్రజలకు పంచి పెడతానన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, బాబురావు, శ్రీనివాస్, మారుతి, నారాయణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ఎస్ కమిటీ అధ్యక్షుడి ఎన్నిక




**ప్రజాపక్షం/ముత్తారం :** మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో ముత్తారం మండలం ఇంచార్జ్ పొట్ల రమేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య తిథులుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ రుద్రారం రామచంద్ మాదిగ, ఎంఎస్పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ తోపాటు దళిత సంఘం నాయకుడు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నిర్వహించారు. ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ ముత్తారం మండల అధ్యక్షునిగా కాసిపేట మధునయ్య మాదిగ,ఉపాధ్యక్షులుగా బందారి శంకర్,అధికార ప్రతినిధిగా మేదర శేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాగమల్ల రాజ్ కుమార్, కార్యదర్శిగా పుల్లూరు తిరుపతి లను ఎన్నుకున్నారు. ఎం ఎస్ పి మండల అధ్యక్షునిగా కొమురయ్య: అలాగే ఎం ఎస్ పి ముత్తారం మండల అధ్యక్షులు అగ్గిమల్ల కొమురయ్య, ముఖ్య సలహాదారులు ప్రదీప్, కార్యవర్గ సభ్యులు మాతంగి అక్షిత్, బూడిద రంజిత్, దాంపల్లి రాజేందర్, అగ్గిమల్ల శ్యాం కుమార్, ఇనుముల రాజయ్య,మేదర్ స్వామి, ఎలిగేటి రాజేశం, ఇనుముల దేవరాజ్, వడ్లకొండ స్వామి, మేదరి మల్లయ్య, ఇనుముల పోచయ్య, అగ్గిమళ్ళ గణేష్, మేదరి ఓదెలు, ఇనుముల సదయ్య, బూడిద సంజీవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోముత్తారం మండలం ఇంచార్జ్ పొట్ల రమేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ రుద్రారం రామచంద్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చందు తో పాటు దళిత సంఘం నాయకులు వివిధ గ్రామాల దళితులు ఉన్నారు.

## విద్యార్థులతో రాజకీయం చేస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యార్థులతో రాజకీయం చేయొద్దని, దేవాలయాల్లాంటి విద్యాలయాలకు రాజకీయరంగు పూయడం బిఆర్ఎస్ చేతగానితనానికి నిదర్శనం అని మంథని నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ అన్నారు.ఆదివారం ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాల వద్ద మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ బియ్యని శివకుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ తో కలిసి మాట్లాడారు బిఆర్ఎస్ విద్యార్థుల పట్ల,గురుకులాల పట్ల కపట ప్రేమ నటిస్తోందని, అధికారం పోయిన ఫ్రస్టేషన్ లో ప్రతిపక్ష పాత్ర పోషించాల్సింది మరిచి విద్యార్థులతో,విద్యాలయాలతో రాజకీయం చేయడం కేవలం వారి ఉనికిని చాటుకోవడం కోసమే అని అన్నారు.పదేళ్ల అధికారంలో ఉండగా ఏనాడు కూడా గురుకులాలను సందర్శించిన దాఖలాలు లేవని,బాలికల వసతిగృహం అన్న సోయి లేకుండా కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధుకర్ అనుమతి లేకుండా రాజకీయ పబ్బం కోసం పార్టీ కండువాలు వేసుకొని బాలికల వసతి గృహంలోకి ఎలా వెళ్ళాడని అన్నారు.విద్యకు ప్రాధాన్యత ఇచ్చి మంథని నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో విద్యాలయాలను కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుది అని,ఆనాడు కాంగ్రెస్ కాలంలో కట్టిన విద్యాలయాలే తప్ప పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క విద్యాలయం కొత్తగా కట్టించింది లేదని అన్నారు.ఆదివారం మధ్యాహ్నం ముత్తారం కస్తూర్బా విద్యార్థులు, విద్యార్థులను చూడడానికి వచ్చిన తల్లిదండ్రులను కస్తూర్బా పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించగా ఏవీ లేవంటూ సమాధానాలు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నా,బిఆర్ఎస్ నాయకులు మాత్రం ప్రజల్లో ఉనికి కోసం విద్యార్థులతో రాజకీయ పబ్బం గడపాలని ఉనికి కోసం తాపత్రయపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మండల యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఎరుకల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, కమాన్పూర్ మండల యూత్ అధ్యక్షులు రెబల్ రాజకుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు అవినాష్,కిరణ్ ప్రశాంత్ తో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల నిర్వహణ..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**సోమవారం నుంచి ఈ నెల 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు.కేజీబీవీ కడెం,లక్ష్మణచందా మండలంలోని వడ్యాల్ జెడ్పిహెచ్ఎస్,మామడ జెడ్పిహెచ్ఎస్,కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ టిఎస్ డబ్ల్యూ ఆర్ఎస్,ముధోల్,తానూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అధికారులు,ఉపాధ్యాయులు అందజేశారు.ఈ వ్యాసరచన పోటీలలో జిల్లా విద్యాధికారి పి.రామారావు,ప్రిన్సిపాల్ లు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## ఇదారె అదబె ఇస్లామీ ముషాయిరా కవి సమ్మేళనం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఇదారె అదబె ఇస్లామీ, పెద్దపల్లి ఆధ్వర్యంలో ఎం.బి. గార్డెన్ ఫంక్షన్ హాల్, శనివారం రాత్రి నిర్వహించిన ముషాయిరా( కవి సమ్మేళనం)విజయవంతంగా ముగిసిందని,ఈ కార్యక్రమంలో అనస్ నబీల్, ఫరీద్ మూనీస్, అన్వర్ షౌక్, మరియు లయఖ్ వార్సి వంటి ప్రముఖ కవులు పాల్గొని, తమ హృదయాన్ని హత్తుకునే కవితలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని, పెద్దపెల్లి అధ్యక్షులు మతినుద్దీన్ తెలిపారు.సమాజ హితమైన భావోద్వేగ భరితమైన కవితలు ప్రేక్షకుల హృదయాలను అలరించి, ఓ మధురమైన సాహిత్యానికి,ఉర్దూ సంస్కృతికి ఒక గొప్ప వేడుకగా నిలిచిందని, కళాత్మక ప్రదర్శనకు మరియు సాంస్కృతిక ఐక్యతకు పెద్దపల్లి వేదిక అయ్యిందని,ఈ సందర్భంగా, ఇదారె అదబె ఇస్లామీ, పరిపూర్ణం చేసిన ప్రతిభావంతులైన కవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసక్తితో పాల్గొన్న ప్రేక్షకులకు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శ్రమించిన కమిటీ సభ్యుల కృషికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు పెద్దపెల్లి మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### ఎస్‌పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం /జగిత్యాల ప్రతినిధి :** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని నెల రోజుల పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎస్పి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పి అశోక్ కుమార్ సూచించారు.

## ఆరోగ్యానికి నడక దివ్య ఔషధం

**ప్రజాపక్షం /జగిత్యాల ప్రతినిధి :** మనిషి ఆరోగ్యానికి నడక దివ్య ఔషధమని జగిత్యాల జిల్లా బుగ్గారం శ్రీ గ్లోబల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్.నక్కి రాజు అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుగ్గారం మండల కేంద్రంలో గల శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు మనిషి ఆరోగ్య మనుగడకు దివ్య ఔషధం నడకా అని చాటిచెప్పుతూ ఆదివారం రెండు కిలోమీటర్ల వాకింగ్ లక్ష్యాన్ని చేరుకొని మానవహారం నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం మొదలగు నినాదాలతో కూడిన ప్లే కార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థులు హుషారుగా వాకింగ్ చేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నిత్యం బిజీగా ఉన్నప్పటికి ప్రస్తుత పరిస్థితుల్లో మానవులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. .ఈ కార్యక్రమంలో బుగ్గారం ఎ.ఎస్.ఐ ప్రకాష్ , ప్రవీణ్ , గడ్డం రమేష్, ఆంజనేయ స్వామి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానంలో స్థిరపడాలి

**ప్రజాపక్షం/నస్పూర్ :**విద్యార్థి దశ నుండే అధ్యాపకులు బోధి చే పాఠ్యాంశాలను క్రమశిక్షణతో చదివి విద్యార్థులందరూ ఉన్నత స్థానంలో స్థిరపడాలని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. ఆదివారం నస్పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సంధర్భంగా 'పునరుత్పాదక వనరుల శక్తి' అనే అంశం పై నస్పూర్ ఎంఆర్సిలో వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మా ట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభ పాటవాలను పరీక్షించాదానికి పో టీలు నిర్వహిస్తారని, భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి, క్రమశిక్షణతో చదివి ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పోటీలలో విజేత లుగా నిలిచిన తీగల్పహాడ్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల వి ద్యార్థి రిషిత్ కు మొదటి బహుమతి, నస్పూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థి శ్రీసస్యకు రెండవ బహుమతితో పాటు కెజిబివి పాఠశాల విద్యార్థి హసినిలకు మూడవ బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ దామోదర్ రావు, మండల నోడల్ అధికారి రామన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్సిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనం కూల్చివేత



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ పట్టణంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఓ పురాతన ప్రభుత్వ భవాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సిబ్బంది కూల్చివేశారు. దశాబ్దాల క్రితమే అట్టి ప్రభుత్వ స్థలంలో త్యాగరాయ కళాపరిషత్ భవనాన్ని నిర్మించారు. కాలక్రమేనా అది నిరుపయోగంగా మారడంతో అధికారులు ఆ భవనాన్ని అద్దెకిచ్చారు. కాగా అద్దెకు తీసుకున్న వ్యక్తి అట్టి భవనంలో పాతుకుపోయాడు. పలుకుబడిని, తెలివిని ఉపయోగించి తిష్ట వేశాడు. అద్దెకు తీసుకున్న ఆ వ్యక్తి ఆ బిల్డింగును మరికొందరు వ్యాపారులకు అద్దెకిచ్చి సొమ్ము చేసుకున్నాడు. ఓ హోటల్‌తో పాటు లాడ్జి ఇతర వ్యాపార సముదాయాలకు అద్దెకిచ్చుకున్నాడు. నగరపాలక సంస్థ అధికారులు ఖాళీ చేయాలని హెచ్చరించినప్పటికీ ఖాతరు చేయకుండా హైకోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకుంటున్నారట. ఎన్ని సార్లు నోటీసులిచ్చినా తరచూ ఇదే సమస్య ఎదురవుతుండగా అధికారులు ఏమీ చేయలేకపోయారు. అయితే తాజాగా అది శిథిలావస్థలో ఉన్నందున ప్రజా ప్రయోజనార్థం నగరపాలక సంస్థ అధికారులు అట్టి ప్రభుత్వ భవనాన్ని కూల్చివేశారు. పోలీసులు, అధికారుల సహకారంతో సామాన్లను తొలగించివేశారు. అయితే దశాబ్దకాలంగా పరిష్కరించని సమస్యను ప్రస్తుత నగరపాలక సంస్థ కమిషనర్ చొరవ చూపడంతోనే పరిష్కారం అయ్యిందని చెప్పుకుంటున్నారు

## నూతన అధ్యక్షుడిగా రఫీ

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని జామా మసీద్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు జామ మసీద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహ్మద్ రఫీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యాక్షుడిగా షేక్ పాషా, క్యాషియర్‌గా అప్సర్, కోశాధికారిగా రఫీ ప్రధాన కార్యదర్శిగా షేక్ చాంద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ర ఫీ మాట్లాడుతూ తన నియమాకానికి స హకరించిన జామా మసీద్ కమిటీ సభ్యుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అంద రి కి అందుబాటులో ఉండి కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జా మా మసీద్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## స్థానిక సంస్థల్లో అధిక సీట్లు కేటాయించాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపులను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో ఎంపిటిసి, జెడ్పిటిసి సీట్లను కేటాయించాలని మున్నూరు కాపు సంఘం మెట్‌పల్లి డివిజన్ సభ్యుడు గొల్కొండ పవన్ కుమార్ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్థులు రాజకీయంగా సామాజికంగా ముందుకు సాగి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి మున్నూరు కాపుల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

## సమానంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజలకు అందించాం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**యేడాది పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి సమానంగా ప్రజలకు అందించామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజాపాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందున ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ మాట్లాడారు. నాటి రాక్షాస పాలనను పక్కకు పెట్టి ప్రజా పాలనను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అన్ని శాఖలను విచ్చిన్నం చేసిందని టీఆర్ఎస్ రాష్ట్రాన్ని చేసిన విచ్చినాన్ని బాగు చేస్తూనే మరోపక్క ప్రజలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అ ందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందించడం గానీ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం, గృహజ్యోతి ద్వారా రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కిటీలను నియమించామని, ప్రజాపాలనలో ప్రజాదర్బార్, అభయహస్తం, ప్రజావాణి ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేశ వేణు, శేఖర్‌గౌడ్, రత్నాకర్, అక్రమ్, వేణురాజ్, రాజ నరేందర్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్, అఖిల్, శశికుమార్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు పుట్ట కొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ, మండల ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు టి.కృష్ణ, జిల్లా ప్రచార కమిటీ నెల్లిరాజులు హాజరై పోలీస్ కిష్టయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా ప్రాతిపదికన రాజకీయ పదవులు కేటాయించాలని, ముదిరాజ్‌ల డిమాండ్లను హక్కులు పరిష్కరించాలన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా ముదిరాజ్‌ల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మత్స్య సహకార సంఘాల్లో నిజామాబాద్ జిల్లా వెనుకంజలో ఉందని, వెంటనే అవసరమైన,అనువుగా ఉన్నచోట మత్స్య సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. జాన్కంపేట్ శివారులోని డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు వెళ్లే దారిలో చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుడైన పోలీస్ కిష్టయ్య విగ్రహ ఏర్పాటుకు స్థానికులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్, కోశాధికారి కొండ అశోక్, కృష్ణ, సహాయ కార్యదర్శి జోడ నర్సింలు, కార్యనిర్వహణ అధికారి గండి మనోజ్ కుమార్, సలహాదారులు పెసరి ఆంజనేయులు, నాయకులు కిషన్ గౌడ్, శేఖర్ రాజ్, అల్లం శ్రీనివాస్, శిరవేణి రవి, రాములు,ముదిరాజ్‌సంఘం నాయకులు దాస్, సాయిలు, హరీష్, అబ్బయ్య, లింగం, కుల పెద్దలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్:**పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న రాష్ట్రానికి ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించలేకపోయిందని బిఆర్ఎస్ చెన్నూర్ నియోజవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాలను ఆదివారం నాడు ఆయన సందర్శించి విద్యార్థులకు వడ్డించే వంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని, గడిచిన 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని, ఇందులో 38మంది ఫుడ్ పాయిజన్‌తో ప్రాణాలు విడిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు సరైన భోజనం, వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పౌష్టికాహారంతో కూడినటువంటి సరైన ఆహారం అందించేంతవరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, అనిల్ రావు, రామిడి లక్ష్మీకాంత్, బొమ్మ భూమయ్య గౌడ్, అలుగుల సత్తయ్య పాల్గొన్నారు.

## సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ సమరశంఖం..

### మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో బలహీన వర్గాలకు న్యాయహక్కుల గళం..

### అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ పేదల హక్కుల కోసవం ఢిల్లీలో పయనం ..




**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఈ రోజు ఢిల్లీలో కాంగ్రెస్ అధినాయకత్వం పిలుపు మేరకు జరిగిన చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలు అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ వేదికగా బలహీన వర్గాల హక్కుల పరిరక్షణపై కృషి ఈ సందర్భంగా అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ,నాటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన చారిత్రక పథకాల వలన బడుగు వర్గాలకు ఆర్థిక,సామాజిక అభివృద్ధి కలిగిందని,రిజర్వేషన్లను కాపాడేందుకు కృషి చేయడం అత్యవసరమని అన్నారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యం సమాన న్యాయం నేటి ప్రభుత్వం పేద ప్రజల హక్కులను దూరం చేస్తోంది.మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సకల జనుల సమానత్వం సాధ్యమవుతుంది.ప్రియాంక గాంధీ మరో ఇందిరా గాంధీగా వెలుగొందుతారని,కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసే శక్తిగా నిలుస్తుందని ఖర్గే వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్,ఆసిఫాబాద్ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్,ఏఐబిఎస్ఎస్ జాతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.వారు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన




**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని వాగ్దారి నుండి సవర్గం వరకు అంతర్గత గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్,ఆదివారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బీటీ రోడ్డు తో పాటు బ్రిడ్జి నిర్మాణం చేయించాం ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యాక ప్రతి ఒక అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుందామని అన్నారు.మీకు ఏ అవసరం వచ్చినా మీ వెంట నేనున్నాననిభరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఎంపీపీ రాథోడ్ సాజన్, పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి పాలన అందిస్తుంది కాంగ్రెస్




**ప్రజా పక్షం/కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో రైతులు ప్రజా ప్రభుత్వ రైతు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ అసెంబ్లీ ఇంచార్జి రావి శ్రీనివాస్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అంటే ఇచ్చిన మాటకు కట్టుబడి పరిపాలించే ప్రభుత్వం అని, గత ఏడాది కాలంలో రైతులకు పెట్టుబడి సహాయం 7వేల 700 వందల కోట్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కు 11 వేల కోట్లు, ధాన్యం కొనుగోలుకు 11 వేల కోట్లు, వరదల పంట నష్టానికి ఎకరానికి రూ 10వేలు, అదే విధంగా 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్‌గా 500 రూపాయలు నిధులను విడుదల చేసింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వమని, ఈ ప్రభుత్వంలో ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధాల దేవయ్య, వైస్ చైర్మన్ వార్ల తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కస్తూరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంబరాల పేరుతో ప్రజాధనం వృథా..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్న ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య అన్నారు.ఆదివారం సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అమలులో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మిగతా హామీలను అమలు చేయలేదని,సంబరాల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారని మండిపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ,కమిటీ సభ్యులు బి.వసుధ ఫాసియోద్దీన్,తోడసం శంభు,కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రి సేవలు భేష్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**రేకుర్తి కంటి ఆసుపత్రి సేవలు బేష్‌గా ఉన్నాయని జిల్లా గవర్నర్ లయన్ నడిపల్లి వెంకటేశ్వర్‌రావుఅ న్నారు. అధికార పర్యటనలో భాగంగా ఆదివారం రేకుర్తి కంటి ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించి అభినందించారు. ఆసుపత్రి శుభ్రతను మెచ్చుకున్నారు. గవర్నర్‌గా తన వంతు కర్తవ్యాన్ని ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, ప్రకాష్ హోల్లా, కోల అన్నారెడ్డి, సింగం రాజు క్లబ్ అద్యక్షుడు ముక్క శరత్, శివకాంత్, బట్టు వినోద్ తదితరులున్నారు.

## ప్రజాపాలన కళాయాత్ర..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలో ప్రజాపాలన ఆరుగ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రేవంత్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలపై పంతొమ్మిది రోజులు అవగాహన కల్పిస్తున్నామని టీం లీడర్ ఎడమల శ్రీధర్‌రెడ్డి తెలిపారు.ఆదివారం రోజున మండల కేంద్రంతో పాటుగా గొల్లపల్లి,వెంకటాపూర్ కళా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పోత్తూరిరాజు, రాంచంద్రం,గడ్డం శ్రీనివాస్, సంజీవ్, ఝాన్సీ,లావణ్య,కిన్నెర,శిరీష,ఆయా గ్రామల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలు తగిన జాగ్రత్తలు పాటించాలి



ప్రజాపక్షం/ముత్తారం : విత్తనాలకు కొనుగోలులో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ముత్తారం ఎస్సై గోపతి నరేష్ ఆదివారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో సాయంత్రం బస్టాండ్ ఆవరణంలో రైతులకు విత్తనాలకు కొనుగోళ్లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే రైతులు తమ పంటలకు సంబంధించిన వివిధ రకాల విత్తనాలు కొనుగోలు చేసే ముందు వ్యవసాయ ఉత్పత్తిదారుల గురించి తెలుసుకొని జాగ్రత్తలు పాటిస్తూ కొనుగోలు చేయాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువులపై దృష్టి సారించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అలాగే సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సైబర్ క్రైమ్ గురైతే 1093 సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో వివాహిత ఆత్మహత్య

ప్రజాపక్షం/గోదావరిఖని: రామగుండం మండలం ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీకి చెందిన దీప్తి(28) తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్టీపీసీ ఎస్.ఐ. ఉదయ్ కిరణ్ తెలిపారు. ఎస్.ఐ. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఆటోనగర్‌కు చెందిన అహర్వార్ నరేందర్‌ను 2021లో దీప్తి ప్రేమించి పెళ్లి చేసుకున్నది. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. గత కొంతకాలంగా ఆమె భర్త నరేందర్ ఏ పని చేయకుండా ప్రతిరోజు తాగి వచ్చి దీప్తిని శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసేవాడు. రూ.20 లక్షలు కట్నం తీసుకరావాలని ఒత్తిడి చేస్తూ వేధించేవాడు. ఈ కారణంగా అతడి వేధింపులు భరించలేక శనివారం అర్ధరాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. దీప్తి తండ్రి దేవరకొండ దివాకర్ ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు. గోదావరిఖని ఎ.సి.పి. రమేష్ విచారణ చేపట్టున్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధిలో పాడిపరిశ్రమ ముఖ్యపాత్ర



ప్రజాపక్షం/చిగురుమామిడి: రైతుల ఆర్థికాభివృద్ధిలో పాడి పరిశ్రమ ముఖ్యపాత్ర పోషిస్తుందని, గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు సూచించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట , సుందరగిరి గ్రామాల్లో పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, కోరుట్లలోని వెటర్నరీ కళాశాల, పశు వైద్యం, పశుసంవర్ధక శాఖ కరీంనగర్ జిల్లా వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు హాజరై పశువైద్య శిబిరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పశు సమర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్ల వ్యాధులు బారిన పడకుండా చూసుకోవాలని, గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పశువుకు అన్ని రకాల టీకాలు వేసుకోవాలని, సమీకృత దాణా వాడి ఎక్కువ పాలు దిగుబడి పొందాలని సూచించారు. చూడలకు నట్టల నివారణ మందులు, పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, కృత్రిమ గర్భధారణ, సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 82 పశువులకు గర్భ పరీక్షలు, గర్భాశయ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు, 322 మందుల చికిత్సలు, 5 శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు పశు వైద్య శాఖ అధికారులు తెలిపారు. పశు పోషణలో ఖనిజ లవణ మిశ్రమం ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ దాసరి శ్రీనివాస్, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వేణుగోపాలరావు, పాల కేంద్రాల అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, తిరుపతి, పాల కేంద్రం రూట్ సూపర్‌వైజర్ సీతారవి, కరీంనగర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సకారం, అంబికా, శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, జంతు హస్బెండరీ విభాగం వైద్యులు డాక్టర్లు విజయ్ భాస్కర్, సాంబరావు, పాలకేంద్రం డైరెక్టర్లు గూళ్ల నాగరాజు, కాషవేణి రాజయ్య, మర్రి ఐలేష్, మర్రి బాలయ్య, పోతరవేణి రాజయ్య, సంది రాంరెడ్డి, రవి, చంద్రయ్య, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



ప్రజాపక్షం/కోనరావుపేట : ముదిరాజ్ కులస్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ముదిరాజ్ కుల పెద్దలందరూ కలిసి ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముదిరాజ్ కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వం 50 కోట్ల నిధులు కేటాయిస్తూ ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రణాళికలు వేస్తుందని అన్నారు. ముదిరాజ్ కులస్థుడు తెలంగాణ ఉద్యమకారుడు కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. మల్లుపేట రిజర్వాయర్‌ను త్వరలోనే మూడు టిఎంసిల నీటితో నింపి ప్రభుత్వం ద్వారా చేప పిల్లలను వదిలి ఉపాధి ఉండేలాగా చూస్తానని ప్రభుత్వం నుండి తెప్పలు, వలలు, స్కూటీలు అందేలా కృషి చేస్తానని అన్నారు. మండల కేంద్రంలో ముదిరాజుల సంఘ భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్, జిల్లా మత్స్య సహకార సంఘం వైస్ చైర్మన్ అంబటి శేఖర్, మండల అధ్యక్షుడు బోయిని లింబాద్రి, గండి నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ కార్యాలయాలు ముట్టడిస్తాం

ప్రజాపక్షం/రామడుగు: మండలంలోని షానగర్ నుంచి కోరుటపల్లి, మోతె గ్రామం మీదుగా కొత్తపల్లి వరకు రూ.2.14 కోట్ల రూపాయలతో మంజూరైన రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ అధికారులు సంబంధింత కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు పూర్తి చేయలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ప్రభాకర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు రోడ్ల సమస్యల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షానగర్ నుంచి మోతె, కోరటపల్లి, కొత్తపల్లి రోడ్డు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రమాదాల బారిన పడ్డారని తెలిపారు. ప్రమాదాల బారిన పడిన కుటుంబ సభ్యులకు ఎవరు భరోసా కల్పిస్తారని, అలాంటి వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్య వైఖరితో రోడ్డు నిర్మాణం పూర్తి చేయని ఇంజనీరింగ అధికారులు, కాంట్రాక్టర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3న ఎస్‌ఈ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన మాజీ ఎంపిటిసిలు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురెళ్ల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, జయంత్, కదారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువతరానిదే

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : దేశ భవిష్యత్తు యువతరానిదేనని, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పెద్దల సభలో గలం విప్పడానికి తనకు అవకాశం కల్పించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. ఆదివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రం లో గ్రాడ్యుయేట్లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ పదహారేళ్ల పాటు చాక్ పీస్ ను పట్టి ఎందరో విద్యార్థిని, విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టానని, 19 ఏళ్ల సర్వీసు వదులుకొని, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేశానని, రాజకీయాలలో ఏదో సంపాదించుకోవడం కోసం రాలేదని, గ్రాడ్యుయేట్లతోపాటు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి వచ్చానని అన్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు నాలుగు సార్లు నిర్వహించారని, కానీ ఏ ఒక్క ఎమ్మెల్సీ సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని, రామగిరి సాక్షిగా నిరుద్యోగుల , గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇకనుండి ఎక్కడ నలుగురు కలిసినా తనను మీ కుటుంబ సభ్యుడిలా భావించి, ఆదరించి ప్రతిచోట ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులతోపాటు పెద్దపెల్లి జిల్లా పరిధిలోని పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌పై ఉన్న శ్రద్ధ తలపై ఎందుకు ఉండదు?!



ప్రజాపక్షం/పాలకుర్తి: పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ మోసాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్‌లు పాల్గొని మాట్లాడారు. సెల్‌ఫోన్ ఎక్కడ కింద పడి పగులుతుందో అని నిత్యం మనం జాగ్రత్తగా ఉంటామని అదే వాహనంపై వెళ్తున్న సమయంలో మాత్రం తలకు హెల్మెట్ పెట్టుకునే విషయంలో నిర్లక్ష్యం కనబరుస్తామని సీఐ అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణిస్తే అతడి కుటుంబమంతా దిక్కులేని వారు అవుతారన్నారు. తప్పనిసరిగా ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమను తాము కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ రద్దీ పెరగడం వల్ల క్షేమంగా ఇంటికి చేరుకోవాలనే ఆలోచన అందరిలో కలగాలన్నారు.

## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్‌గా కొత్త ప్రకాష్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్‌గా కొత్త ప్రకాష్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లెపల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ బాధ్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్‌రెడ్డి, శ్రీరాముల కిషన్, ఆర్.ప్రభాకర్, పంజాల కుమార స్వామిలకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాష్ నియామకం పట్ల పివి రాజ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు జనార్దన్ గౌడ్, డివి రమణ, శ్రీనివాస్ గౌడ్, విలాస్ రావ్, పర్శరాములు, అభినందనలు తెలిపారు.

## విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయ బృందం

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలు, ఎడ్యుకేషన్ డే సందర్భంగా మండల స్థాయి వ్యాచారచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాచరచన పోటీలు మండల విద్యాధికారి ఓదెలు ఆధ్వర్యంలో నిర్వహించగా వ్యాచారచన పోటీలలో ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి అభిజ్ఞ వ్యాచారచన పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల విద్యార్థిని ప్రిన్సిపల్ సంతోష్ తో పాటు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణవేణి తోపాటు అధ్యాపక బృందం అభినందించారు.

## ఎన్టీపీసీ ఏటీఎం చోరీ, నిందితుల అరెస్టు

ప్రజాపక్షం/గోదావరిఖని: ఎన్టీపీసీలోని యాక్సిస్ బ్యాంకు ఏటీఎంలో గతనెల 26న చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్.ఐ. ఉదయ్ కిరణ్ తెలిపారు. ఏటీఎంను పగులగొట్టి చోరీకి విఫల యత్నం చేసిన విషయమై బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గోదావరిఖని ఏసీపీ రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో విచారణ చేపట్టి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రిష్టా జిల్లా నందిగామకు చెందిన తుమ్మల మధు, బండ్ల అబ్రహాంలను పట్టుకొని వారి వద్ద నుంచి లారీ, ఇనుప సుత్తి, జర్కిన్లు, మంకీ క్యాప్‌లు, మాస్కులు, గ్లౌజులు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు, వీరిని కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్ల టి.అంజయ్య, జె.శ్రీనులను సీఐ అభినందించారు.



## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/రామగిరి :** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రామగిరి మండలంలో ని విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి ఎ.కొమురయ్య బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పన్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కు చెందిన పి సింధుజ, రెండవ బహుమతి నాగపెల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాల కు చెందిన వి.శశాంక్ చరణ్,మూడవ బహుమతి వెంకట్రావు పల్లె గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్పీ మమత పాల్గొన్నారు.



## అటవీ సంపదను కాపాడు-కోవడం ప్రతీఒక్కరి బాధ్యత

### అటవీ క్షేత్ర అధికారి ఎం.డి. ఖలీలొద్దిన్

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో అటవీ శాఖఅధికారులు ప్రజలకు అటవీ వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చందుర్తి మల్యాల రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎండి. ఖలిలొద్దిన్ హాజరై అడవి యందు సంభవించే అగ్ని ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వన్యప్రాణులను సంరక్షించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ పల్లె శ్రీనివాస్, బీట్ అధికారులు సుదర్శన్, అభిషేక్ రావు, బేస్ క్యాంప్ సిబ్బంది బలరాం, సతీష్, వాచర్లు కాశయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన తాళ్లపల్లి ప్రభాకర్‌ను మాజీ సర్పంచులు మాట్ల అశోక్, కొమ్ము దేవరాజు, శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొర్ర స్వామి, తాళ్లపల్లి దేవరాజు, జీవన్, కీర్తి తదితరులు ఉన్నారు.

# బాలమల్లేష్ మృతి తీరనిలోటు

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ గుండె పోటుతో మరణించడం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరనిలోటని జగిత్యాల జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. బాల మల్లేష్ మృతికి భూమేశ్వర్ సంతాపం ప్రకటించారు.

ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ విద్యార్థి దశ నుండి యువజన నాయకుడిగా, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి , ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐరాష్ట్ర సహాయకార్యదర్శి, జాతీయపార్టీ కౌన్సిల్ సభ్యుడుగా పనిచేసి ప్రజల్లో, పార్టీలో మంచి గుర్తింపు పొందారని గుర్తు చేసుకున్నారు.

వారి హఠాన్మరణం పార్టీకి తీరనిలోటని చెబుతూ మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఐ మండల కన్వీనర్ శనిగరపు ప్రవీణ్, సిపిఐ మండల నాయకులు రాచర్ల సురేష్, బొమ్మేన పురుషోత్తం, సుంకే ప్రకాష్, దుడ్డేలా మల్లేష్, బరిగేలా సురేష్, మంతెన రాజు, మంతెన స్వామిలు మల్లేష్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

### 80 గ్రాములు పట్టివేత

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామం శివారు సత్తెపీరిల దర్గా వద్ద తనిఖీలు నిర్వహించగా అనుమానిత వ్యక్తి గంజాయి అమ్ముతున్నట్లు తెలిసిందని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.

ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనలను తనిఖీలు చేశారు. అనుమానం వచ్చిన హోండా యాక్టివా బండి డిక్కీలో 80గ్రాముల గంజాయి విక్రేతను పట్టుకున్నమని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ సుధాకర్ మీడియాతో తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ కరీంను పట్టుకున్నారు. అతను తక్కువ ధరకు కొనుగోలు చేసి తాను కొంత ఉంచుకుని ఎక్కువ ధరకు విక్రయిస్తూ జల్సాలకు పాల్పడుతున్నాడు. పక్కా సమాచారం మేరకు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ అధికారులు హెచ్చరించారు. యాక్టివా బండిని, ఎనభై గ్రాముల గంజాయి, సుమారు నాలుగు వేల రూపాయల విలువ ఉంటుందన్నారు. అతడిని స్థానిక పోలీసుస్టేషన్‌కు తీసుకవచ్చి కేసును కట్టామని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

**ప్రజాపక్షం/రామగిరి :** కమాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో (6వ తరగతి నుండి 10వ తరగతి )1993–98 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదీర్ఘకాలం తర్వాత తమ సహచర విద్యార్థులను కలుసుకున్న వారంతా ఒకరి యోగక్షేమాలు మరొకరు కనుక్కొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యాభ్యాసంలో తమ మద్రాస్ స్మృతులను మరో మారు వేసుకున్నార. ఆటపాటలు, సాంస్కృతి కార్యక్రమాలతో అని మర్చిపోయి సందడి చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా చేతనివ్వడానికి తీర్మానించుకున్నారు. భవిష్యత్తులో మరోసారి ఆత్మీయ సమ్మేళన నిర్వహించాలని ఆకాంక్షించారు. వీడలేమంటూ విడిపోమంటూ ఆత్మీయంగా వీడ్కోలు తీసుకున్నారు.





## ఘనంగా పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర మలిదశ తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య (పోలీసు కిష్టయ) 15వ వర్ధంతి వేడుకలను, నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో, జాతీయ రహదారి,స్వామి వివేకానంద విగ్రహం సమీపంలో నిర్మల్ జిల్లా కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కోర్ కమిటీ సభ్యులు దర్శనం దేవేందర్,యాటకారి సాయన్నలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి అమరుడు పోలీసు కిష్టయ్య ముదిరాజ్ అని అన్నారు. పోలీస్ కిష్టయ్య తన మరణంతోనైనా తెలంగాణ రాష్ట్ర సాధన అవుతుందని, తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని మృతి చెందాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలయ్యాయని అన్నారు. జిల్లా కోర్ కమిటీ సభ్యులు ఉమామహేశ్వర్, సుంకరి సాయి, సుంకరి ఆనంద్, మందుల పోశెట్టి, సత్యం,పోతన్న, నరేష్, శ్రీనివాస్, సాయన్న, రాజనర్సయ్య,మందుల భీమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా నక్క జితేందర్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా నక్క జితేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిర్ర లక్ష్మణ్ అధ్యక్షతన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బుగ్గారం మండల ఎమ్మార్పీఎస్ కమిటీకి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షునిగా నక్క జితేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా ప్రతినిధులు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్, అధికార ప్రతినిధిగా గడ్డం రమేష్, ఉపాధ్యక్షులుగా గజ్జల లక్ష్మీ నారాయణ, ఎర్రం లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యచరణ చేయాల్సి ఉంటుందన్నారు. వర్గీకరణను వ్యతిరేకిస్తున్న శక్తులను ఎదుర్కోవాల్సి ఉంటుందని అలాగే మాదిగ జాతి ఉనికి కోసం పోరాడాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎంఆర్పీఎస్ అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం ఫ్రెంచ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ఆదివారం నిర్వహించారు. బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆ సంస్థ యొక్క ఆహ్వానం మేరకు బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, బిసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలో అతిథులుగా పాల్గొని క్రీడా పోటీలు నిర్వహించిందన్నారు. ఈ పోటీలో భాగంగా కబడ్డీ ప్రథమ బహుమతి రాపల్లి, ద్వితీయ బహుమతి దట్నూర్ విజేతలుగా నిలిచారు. వాలీబాల్ ప్రథమ బహుమతి గొల్లపల్లి, ద్వితీయ బహుమతి, మల్లన్నపేట, పరుగు పందెంలో మనోహర్, మన్మోహన్, సాయి విజేతలుగా నిలిచారు. విజేతలకు అతిథులచే బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ సీనియర్ ప్లేయర్స్ మండల జగన్, చెన్నాడి రాజసింహ రావు, పిఇటిలుగా అంకం శేఖర్, రవితేజ పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో పలు క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందచేశారు. అంతకుముందు విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య కోసం అందించే వివిధ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగా శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కోడిపందాల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి కాపుల పల్లి గ్రామ శివారులో రహస్యంగా డబ్బులు పందెంగా పెట్టి కొంత మంది పందెం రాయుళ్లు పందెం కోళ్లతో పందెలకు పాల్పడుతున్నారనే సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్‌లు దాడి చేసి పందెం పెట్టుకొని కోడిపందాలు ఆడుతున్న ఏడుగురు నిందితులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి 13 పందెం కోళ్లు, 60 కత్తులు, 05 మొబైల్స్ మరియు 6530/ నగదు స్వాధీనంచేసుకోవడం జరిగిందని తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. పరారీలో ఉన్నవారిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.